www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
T MEDIA ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 181
పేజీలు : 3

సోమవారం 26.01.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## నాంపల్లి అగ్నిప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**టీ మీడియా ,జనవరి 25 , హైదరాబాద్:**

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ మాల్?లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ఌ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్?గ్రేషియా అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి హరి చందన దాసరికు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనాలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్?ను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన నియంత్రణ చర్యలు అమలు చేస్తామని మంత్రి పొంగులేటి సూచించారు.

# బ్ల(డి)డ్ వ్యాపారులు








- యూనిట్ రక్తం రు 1800 లు నుండి 5వేలు
- నల్ల బజారుకు నిల్వలు

**టీ మీడియా ,జనవరి 25 ,హైదరాబాద్ బ్యూరో :**

రక్తదానం ప్రాణదానంతో సమానం అంటారు. అయితే దీనిపై అందరికీ పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, సరైన వేదికలు దొరకకపోవడం, ఇతర ఇబ్బందుల కారణంగా రక్తనిధి కేంద్రాల్లో నిల్వలు లభించడం లేదు. నిజానికి శరీరంలో రక్తం ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ప్రమాదాలు జరిగే సందర్భాల్లో క్షతగాత్రులకు తీవ్రంగా రక్తస్రావం కావడంతో మరణాలు సంభవించే సందర్భాలు అనేకం. భారత దేశం లో రక్తం అమ్మకం నిషేధం.కేవలం దానం మాత్రమే చెయ్యాలి. నిల్వ కేంద్రాలు (బ్లడ్ బ్యాంక్ లు)సేకరణ, నిల్వ కోసం రు 500ల వరకు మాత్రమే ఫీజు తీసుకొని అవసరం అయిన వారికీ ఇవ్వాలి.విరుద్ధంగా బ్లడ్ బ్యాంక్ ముసుగు లో వ్యాపారం కు తెర లేపి కోట్లు గడిస్తున్నారు.ఖమ్మం లాంటి చోట రక్త కణాలు వ్యాపారం బైటపడి కేసు కూడా అయింది అయినా రాష్ట్రం లో తీరు మారటం లేదు.అవసరం బట్టి రు 1800 లు నుండి రు 5 వేలు వరకు వసూలు చేస్తున్నారు.

### -స్వచ్ఛదం ముసుగులో

బ్లడ్ బ్యాంక్ అనేది స్వచ్ఛంద సంస్థ లు కు మాత్రమే అనుమతి ఇస్తారు.అందుకు విరుద్ధంగా దొంగ స్వచ్ఛంద సంస్థలు పుట్టుకు వచ్చాయి ఖమ్మం లాంటి చోట మున్సిపల్ రికార్డుల్లో లేని ఇంటి నెంబర్ కు,నివాసం అని ఉన్న భవనం లోను బ్లడ్ బ్యాంక్ లు కు లైసెన్స్ లు మంజూరి చేసారు.బ్యాంక్ లో డాక్టర్ అనే వారు ఉండాలి.లేని డాక్టర్ ఉన్నట్లు చూపే వారు కొందరు అయితే.లేని అస్పత్రి అనుబంధం, సిబ్బంది ని రికార్డుల్లో చూపి అధికారు లు సహకారం తో అక్రమ పద్ద తుల్లో లైసెన్స్ పొంది రక్త వ్యాపారానికి తెర లేపిన వారు తెలుగు రాష్ట్రాల లో వందల్లో ఉన్నారు.

### -డిమాండ్ ఆసరా చేసుకొని

శరీరంలో రక్తం కొరత ఏర్పడితే శరీరానికి అనేక సమస్యలు దాపురిస్తాయి. ఈ విధంగా పలు రకాలుగా రక్తానికి డిమాండ్? ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో రక్తనిధి కేంద్రాలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రభుత్వ కేంద్రాల్లో రక్తం కొరత కారణంగా బాధితులు ప్రైవేటు కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దీనికోసం రూ.వేలల్లో ఖర్చు చేస్తూ అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు.

### -కామా రెడ్డి లో ఖతర్ న్యాక్ వ్యవహారం

రక్తం ఎక్కించినందుకు రూ.19,200 బిల్లు : కామారెడ్డి పట్టణం శ్రీరాంనగర్?కు చెందిన మహిళ రక్త హీనతతో బాధపడుతోంది. దీంతో ఆమెకు రక్తం ఎక్కించాలని వైద్యులు తెలిపారు. అయితే దీనికోసం ఆమె భర్త ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే రక్తనిధి కేంద్రంలో రక్తం నిల్వలు అందుబాటులో లేవు. దీంతో ప్రైవేట్ రక్తనిధి కేంద్రానికి వెళ్లగా, అక్కడ ఒక్కో యూనిట్?ను రూ.1,800లతో కొనాల్సిన పరిస్థితి వచ్చింది. మొత్తంగా నాలుగు యూనిట్లకు గానూ రూ.7,200 ఖర్చయ్యింది. ఆసుపత్రిలో రక్తం ఎక్కించినందుకు గానూ రూ.12 వేల బిల్లు ఇచ్చారు. అంటే మొత్తంగా రూ.19,200 చెల్లించినట్లు ఆ మహిళ భర్త వాపోయారు.

### -ప్రైవేటు ప్రయోగశాలల్లో

జిల్లాలో ప్రైవేటు రక్తనిధి కేంద్రాల్లో ఒక యూనిట్? రక్తానికి రూ.1800 రుసుం వసూలు చేస్తున్నారు. ఇక్కడ కూడా రక్తానికి డిమాండ్? అధికంగా ఉంది. అత్యవసర సమయాల్లో అధిక మొత్తంలో నగదు చెల్లించి మరీ, రక్తాన్ని కొనుగోలు చేసే సందర్భాలూ ఉంటున్నాయి. దీంతో మిగతా వారికి రక్తం దొరకడం లేదు. పలుకుబడి ఉన్నవారికి, సిబ్బందితో పరిచయాలు ఉన్నవారికి రక్తం సులువుగా దొరుకుతుంది. పేద, సామాన్యులకు రక్తం దొరకని పరిస్థితుల్లో వైద్యం అందించడానికే కష్టతరమవుతోంది.

ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు 5 యూనిట్ల రక్తాన్ని రోగులకు అందిస్తున్నారు. ఇక్కడ ఆపరేషన్ కేసులతో పాటు గర్భిణులకు రక్తాన్ని అందిస్తున్నారు. శిబిరాలు నిర్వహించినప్పుడు ఒక్కో చోట 30 నుంచి 50 యూనిట్ల రక్తం సమకూరుతోంది. కాగా సేకరించిన కొద్ది రోజుల్లోనే పూర్తిగా వినియోగిస్తున్నారు. దీంతో రక్తం కొరత ఏర్పడుతోంది.

## భూ రికార్డులపై భరోసా సర్వేయర్లు పని

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ధరణి పై రాష్ట్ర వ్యాప్తంగా ఆడిట్



**టీ మీడియా,జనవరి25,ఖమ్మం:** భూ రికార్డులపై రైతులకు, భూ యజమానులకు భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డితెలిపారు.మంత్రివర్యులు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేసి, రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రవేశపెట్టామని అన్నారు.భూ భారతి చట్టం నియమ, నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేశామని అన్నారు.రెండవ విడతలో మిగిలిన అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని, నేడు మన ఖమ్మం జిల్లాలో అర్హత సంపాదించిన 47 మంది అభ్యర్థులకు నేడు లైసెన్సులు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి పంపిణీ చేస్తున్నామని అన్నారు

రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలు లేని 413 గ్రామాలలో సర్వే పనులు మొదటి విడత క్రింద చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి లైసెన్స్ సర్వేయర్లు ద్వారా సర్వే చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో ఫోరెన్సిక్ ఆడిట్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని, ఈ ఫోరెన్సిక్ ఆడిట్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు, పేదలకు ప్రభుత్వానికి చెందాల్సిన ఒక ఇంచు భూమి కూడా అక్రమార్కులకు చెందకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం అధికారం కలెక్టర్ కు మాత్రమే పరిమితం చేయకుండా డి సెంట్రలైజ్డ్ ద్వారా చాలా వరకు సమస్యలు నేడు వేగంగా పరిష్కారం అవుతున్నాయి. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ఫీజు అంశంలో భూ భారతి ద్వారా స్కామ్ జరిగినట్లు ప్రజలను తప్పుదోవ పట్టించారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ధరణిలో ఉండే లొసుగులు కారణంగా రిజిస్ట్రేషన్ లో 3 కోట్ల 90 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని, సంబంధిత దోషులపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని, ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు చనిపోయిన ప్రతి వ్యక్తికి 5 లక్షలు చొప్పున పరిహారం ప్రభుత్వం తరపున అందిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అగ్నిప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టే చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూప్రజా ప్రభుత్వం విఆర్ఓ, విఆర్ఏ లను మరొకసారి గ్రామ పరిపాలన అధికారులుగా రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకొని వచ్చామని, వీరికి అదనంగా లైసెన్స్ సర్వేయర్ లను ప్రవేశ పెట్టామని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూమండల సర్వేయర్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్ లు పని చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాజేందర్, ఆర్టీఐ మెంబర్ వెంకన్న, వివి పాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ, తహసీల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ఆధిపత్యాన్ని సహించేదే లేదు

- సీఎం స్టాలిన్




**టీ మీడియా ,జనవరి 25 , చెన్నై :**

తమిళనాడు గడ్డపై హిందీ ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ మరోసారి తెగేసి చెప్పారు. అది గతంలోలైనా, ఇప్పుడైనా, మరెప్పటికీ అయినా సరే హిందీ భాషకు చోటు లేదన్నారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళ భాష పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం నిధులు ఆపినా, ఒత్తిడి తెచ్చినా సరే, తమిళనాడులో ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని, హిందీని రుద్దే ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.సీఎం స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా, బహిరంగ సభలోనూ తన వాదనను బలంగా వినిపించారు. "మాది తమిళాన్ని ప్రాణంగా ప్రేమించే రాష్ట్రం. హిందీని మాపై బలవంతంగా రుద్దాలని చూసిన ప్రతిసారీ మేము ఐక్యంగా పోరాడాం. ఇకపైనా అదే తీవ్రతతో మా నిరసనను వ్యక్తం చేస్తాం. తమిళనాడులో హిందీకి అప్పుడు స్థానం లేదు, ఇప్పుడు లేదు, భవిష్యత్తులోనూ ఎప్పటికీ ఉండదు" అని స్టాలిన్ కుండబద్దలు కొట్టారు. భాషా యుద్ధంలో ఇకపై ఒక్క ప్రాణం కూడా పోకూడదని, కానీ తమ తమిళ భాషాభిమానం మాత్రం ఎప్పటికీ చావదని ఆయన ఉద్ఘాటించారు.

### అమరవీరులకు ఘన నివాళి

భాషా పోరాటంలో అసువులు బాసిన వారిని స్టాలిన్ స్మరించుకున్నారు. చెన్నైలోని భాషా అమరవీరులు తాళముత్తు, నటరాసన్ స్మారక స్థూపం వద్ద సీఎం నివాళులర్పించారు. చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్?మెంట్ అథారిటీ భవన సముదాయంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. 1965లో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం తాలూకు చారిత్రక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో దివంగత డీఎంకే దిగ్గజాలు సి.ఎన్. అన్నాదురై, ఎం. కరుణానిధి చేసిన పోరాటాలను గుర్తు చేశారు. నాటి ఉద్యమంలో ఎందరో తమిళులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని, వారి త్యాగాల వల్లే నేడు తమిళ భాష సగర్వంగా నిలిచిందని కొనియాడారు.

జాతీయ విద్యా విధానంపై స్టాలిన్ స్పందించారు. "కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ పేరుతో పరోక్షంగా హిందీని, సంస్కృతాన్ని రుద్దాలని చూస్తోంది. మేము ఆ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం. కేవలం ఈ ఒక్క కారణంతోనే కేంద్రం తమిళనాడుకు రావాల్సిన విద్యా నిధులను నిలిపివేసింది. నిధులు ఆపితే మేము భయపడతామని అనుకుంటున్నారు. కానీ మాకు డబ్బు కంటే మా భాష, మా ఆత్మగౌరవమే ముఖ్యం. ఈ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కి వేసేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

### అసలేంటీ ఈ భాషా అమరవీరుల దినోత్సవం?

తమిళనాడు చరిత్రలో ఈ రోజుకు ప్రత్యేక స్థానం ఉంది. 1930ల నుంచే అక్కడ హిందీ వ్యతిరేక పోరాటాలు మొదలయ్యాయి. అయితే 1965లో కేంద్రం హిందీని ఏకైక అధికార భాషగా చేయడానికి ప్రయత్నించినప్పుడు తమిళనాడు భగ్గుమంది. ఆ సమయంలో జరిగిన ఉద్యమంలో హింస చెలరేగింది. చాలా మంది విద్యార్థులు, ఆందోళనకారులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలకు గుర్తుగా తమిళనాడు ప్రభుత్వం జనవరి 25ను అధికారికంగా 'భాషా అమరవీరుల దినోత్సవం'గా నిర్వహిస్తోంది.

### విపక్షాల మద్దతు

ఈ విషయంలో తమిళనాడులోని అన్ని పార్టీలు ఏకతాటిపై ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే అధినేత ఎడప్పాడి పళనిస్వామి కూడా అమరవీరులకు నివాళులర్పించారు. "తమిళ తల్లి మా ప్రాణంతో సమానం" అని ఆయన ట్వీట్ చేశారు. అలాగే ఇటీవల రాజకీయాల్లోకి వచ్చిన ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' పార్టీ కూడా ఈ దినోత్సవాన్ని పాటించింది. విజయ్ కూడా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

తమిళనాడు చేసిన పోరాటం కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం కాదని స్టాలిన్ అన్నారు. "నాడు తమిళనాడు చేసిన హిందీ వ్యతిరేక ఉద్యమం, భారత ఉపఖండంలోని అనేక భాషా జాతుల హక్కులను, అస్తిత్వాన్ని కాపాడింది. లేదంటే ఈపాటికి చాలా ప్రాంతీయ భాషలు కనుమరుగైపోయేవి" అని ఆయన విశ్లేషించారు.

## జన సంద్రంగా మేడారం

### జాతరకు పోటెత్తిన భక్తులు

**టీ మీడియా,జనవరి25,మేడారం:**

మహాజాతరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నెల 28 నుంచి జాతర ఘనంగా ప్రారంభం అవుతుండటంతో గద్దెలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇవాళ ఆదివారం కావడంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు భారీగా తరలి వస్తున్నారు.జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి బంగారం మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలోనే కాకుండా అడవుల్లో మేకలు, కోళ్లను కోసుకొని చెట్ల కింద విడిది ఏర్పాటు చేసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో స్వచ్ఛమైన ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సంతోషంగా కుటుంబాలతో సేద తీరుతున్నారు. భక్తులు బస్సులు, కార్లు, డీసీఎంలు ఇలా ప్రైవేటు వాహనాల్లో ఒకేసారి రావడంతో తాడ్వాయి-మేడారం దారిలో ట్రాఫిక్? ఏర్పడి నెమ్మదిగా కదులుతున్నాయి.

### నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్

మరో రెండు రోజుల్లో వనదేవతల మహాజాతర వైభవంగా ప్రారంభం కానుంది. జాతరకు ముందే భక్తుల రద్దీ యధావిధిగా కొనసాగుతూనే ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్?, ఎస్పీ సుధీర్ రాంనాథ్ రేయింబవళ్లు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చేపట్టారు. జాతరకు వచ్చే బాలింతలు పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. జంపన్నవాగు పొడువునా వాటర్? ట్యాపులు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు.ఇక మేడారంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్?ను మంత్రి సీతక్కతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మహ జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4 వేల స్పెషల్? బస్సులను రాష్ట్ర నలుమూలల నుంచీ నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్? తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సులు సంఖ్యను పెంచేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. మహాజాతరకు వచ్చే మహిళలు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహాజాతరకు మరో రెండు రోజులే సమయం ఉండడంతో అధికారులు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పారిశుధ్య నిర్వహణ నుంచి నిరంతర నీటి సరఫరా వరకూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.



మేడారం జాతరలో చిన్నారులు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసు శాఖ వినూత్నంగా చేపట్టిన మేడారం 2.0లో భాగంగా టీజీ క్వెస్ట్? విధానాన్ని అమలు చేస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్ల వ్యవస్థ సహకారంతో దారి తప్పిపోయిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం కోసం చిల్డ్రన్? ట్రాకింగ్? మానిటరింగ్? సిస్టమ్? (సీటీఎంఎస్?) రూపొందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మేడారం వచ్చే మార్గాల్లోనే రిస్ట్? బ్యాండ్? కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో పిల్లలు, వృద్ధుల పేరు, సంరక్షకుడి పేరు, ఫోన్? నంబర్? నమోదు చేసుకొని క్యూఆర్? కోడ్? ముద్రించిన రిస్ట్? బ్యాండ్?ను చేతికి వేస్తున్నారు. జాతరలో తప్పిపోతే దాన్ని స్కాన్? చేసి సులువుగా చిరునామా తెలియడంతో కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియ చేపడతారు.

**రిస్ట్ బ్యాండ్ వేసే కేంద్రాలు ఇవే**

హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానం, వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు, ఉప్పల్, హైదరాబాద్?లోని ఎంజీబీఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం, కాటారం బస్టాండ్లు.

## పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

### ధర్మేంద్రకు పద్మవిభూషణ్, మమ్ముట్టికి పద్మభూషణ్

**టీ మీడియా ,జనవరి 25 , ఢిల్లీ బ్యూరో :**




గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో అసమాన సేవలు అందించిన వారికి తాజాగా పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. బాలీవుడ్? దిగ్గజ నటుడు ధర్మేంద్ర, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్?కు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించింది. కేరళకే చెందిన కె.టి.థామ్?స్?, సాహితీవేత్త పి.నారాయణన్?కు కూడా పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది.

## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**టీ మీడియా ,జనవరి 25 , ఢిల్లీ బ్యూరో :**



రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు.

## హక్కుల పోరాటంలో...
## ఐద్వా కీలక పాత్ర

బృందాకారత్

**టీ మీడియా ,జనవరి 25 ,హైదరాబాద్ :**



ఐద్వా 14వ అఖిలభారత మహాసభలు హైదరాబాద్‌లోని ఆర్టిసి కళ్యాణ మండపంలోని సరోజినీ బాలానందన్ నగర్‌లో వేడుకగా ప్రారంభమయ్యాయి. మహాసభ పతాకావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన ప్రారంభ సభలో మాజీ ఎంపి బృందా కారత్ కీలక ఉపన్యాసం చేశారు.

# నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురి మృతి

- **రూ.5లక్షల చొప్పున పరిహారం**

**టి మీడియా, జనవరి 25,హైదరాబాద్ బ్యూరో :**



నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొలిక్కి వచ్చాయి. సుమారు 22 గంటలపాటు శ్రమించి భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్?తో పాటు బీబీ, ఇంతియాజ్?, హబీబ్? మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

సహాయక చర్యలను డీసీపీ శిల్పవల్లి పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అయిన వారు విగతజీవులా కనిపించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్ అమ్మమ్మ, నాన్నమ్మలు లబోదిబోమంటున్నారు. మొన్నటివరకు తమతోనే కలిసి సరదాగా గడిపారని ఇంతలోనే ఇలాజరిగిపోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హబీబీ,ఇంతియాజ్, బీబీల కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.శనివారం మధ్యాహ్నం నుంచి నిరంతరాయంగా సహాయక చర్యలు సాగాయి. ఇవాళ ఉదయం సెల్లార్?లో గుంత తవ్వి రెస్క్యూ బృందంలోనికి వెళ్లారు. ఇందుకోసమే సెల్లార్?కు జేసీబీ సాయంతో రంధ్రాలు చేశారు. లోపల పొగ అంతా బయటకు వెళ్లిన తరువాత సహాయక బృందాలు సెల్లార్?లో గాలించాయి. భవనం లోపల చిక్కుకున్నవారిని రక్షించేందుకు సుమారు 200 మంది సిబ్బంది శ్రమించారు. వీరిలో ఎన్డీఆర్?ఎఫ్, డీఆర్ఎఫ్, హైడ్రా, ఫైర్, పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది ఉన్నారు.

**రూ.5లక్షల పరిహారం**

అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫర్నీచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

**బాధితుల బంధువులు ఆందోళన**

అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్?లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయచర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. మరోవైపు నిన్నటి నుంచి మంటలతో భవనం దృఢత్వంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనం దృఢత్వాన్ని పరిశీలించేందుకు ఘటనాస్థలికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ బృందం రానుంది. వారు భవనాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వనున్నారు.

**ప్రమాద తీవ్రత పెరగడానికి కారణం**

ఫర్నీచర్? షాప్ యాజమానికి భవనంలోని రెండు సెల్లార్లలో భారీగా ఫర్నిచర్?ను నిల్వ ఉంచడం వలన ప్రమాదం తీవ్రత పెరిగిపోయిందని పోలీసులు, ఫైర్? సెఫ్టీ అధికారులు భావిస్తున్నారు. పార్కింగ్? కోసం ఉపయోగించాల్సిన సెల్లార్లలో ఫర్నిచర్? ఎందుకు నిల్వచేయాల్సి వచ్చింది ఇందుకు అనుమతి ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. భవనం సెల్లార్?లో మంటలు ఎలా వ్యాపించాయి కారణాలేంటి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అగ్నిమాపక దళం డీజీ విక్రమ్?మాన్?సింగ్ తెలిపారు.

**మంత్రి పొన్నం దిగ్భ్రాంతి**

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్?లో జరిగిన అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పొన్నం ప్రకటించారు. ఫైర్ సేఫ్టీ కి సంబంధించి నిబంధనలు పాటించకుండా ఘటనకు కారణమైన షాపు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ,పోలీస్, రెవెన్యూ , హైడ్రా అధికారులు సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాలు ఉంటే పిర్యాదు చేయాలని కోరారు.



# గోదావరికి హారతి

**టీ మీడియా జనవరి 25 భద్రాచలం టౌన్ :**

భద్రాచలం గోదావరి నది కి హారతి అర్చక స్వాముల మంత్రోచ్చారణల తో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం నాడు శ్రీ సీతా రామ చంద్ర స్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతా రామ చంద్ర స్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో ప్రతి ఆదివారం గోదావరి నదికి భక్తుల సహాయ సహకారాలతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం ఈవో దామోదర్ రావు, డి ఈ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండాటి రోడ్డు పనులు

- **పరిహారం కట్టించాలని రైతుల పట్టు**

**టీ మీడియా, జనవరి 25, తిరుమలాయపాలెం:**



రైతుల కన్నుగప్పి ఓ రోడ్డు కాంట్రాక్టర్ అక్రమంగా బీటీ రోడ్డును రైతుల పట్టా భూముల నుండి పనులు చేపడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తెలిపిన వివరాలు ప్రకారం ...మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం నుండి మన్నె గూడెం వరకు సుమారు పది కిలోమీటర్ల మేర 8 కోట్ల వ్యయంతో రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత సంవత్సరం శంకుస్థాపన చేసిన విషయం విధితమే ఆ రోడ్డు నిర్మాణాన్ని ఇటీవల కాంట్రాక్టర్ చేపట్టగా పిండిప్రోలు నుండి చిలక కోయిలపాడు మన్నెగూడెం వరకు పూర్వం నుండి 9 అడుగుల డొంక కాలిబాట ఎడ్లబండ్లు పోతూ ఉండేవని రైతులు విన్నవించారు. సుమారు 33 అడుగుల వెడల్పులో పనులు చేపడుతున్నారని రోడ్డు నిర్మాణంలో తమ పట్టా భూములు ఉన్నాయని ఒక్కొక్క రైతుకు చెందిన రెండు నుంచి మూడు ఎకరాల భూమి నష్టపోతున్నామని వారు ఆందోళనకు దిగారు. సమాచారం లేకుండా రైతులకు నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం రోడ్డు నిర్మాణంలో పోతున్న భూములకు పరిహారం ఇవ్వకుండా తమ పట్టా భూముల్లో నుంచి రోడ్డు నిర్మాణం ఎలా చేపడుతారని వారు కాంట్రాక్టర్ ని నిలదీశారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన దొడ్డ గురవయ్య, దొడ్డ నాగమణి, దొడ్డ వెంకన్న, తెలే బోయిన లక్ష్మీ నరసయ్య, తెలెబోయిన గురవయ్య, సోమనబోయిన వెంకయ్య, సోమనబోయిన పిచ్చయ్య, సోమనబోయిన నారాయణ, సోమనబోయిన ప్రదీప్, సోమనబోయిన లింగయ్య, సోమనబోయిన వెంకటేశ్వర్లు, కంపాటి రమేష్ వీరితోపాటు మరికొందరు రైతులు భూములు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ని స్థానిక తహసీల్దారుని కలిసి రాతపూర్వకంగా విన్నవిస్తామని వారు తెలిపారు అప్పటికి న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటానికి దిగుతామని కాంటాక్ట్ ని వారు హెచ్చరించారు.

# ఐద్వా మహాసభలకు తరలిన మహిళలు

- **మహిళల పట్ల పాలకుల చిన్న చూపు- ఐద్వా నేత ఉమావతి**

**టీ మీడియా,జనవరి25, సింగరేణి (కారేపల్లి):**



ఐద్వా జాతీయ మహాసభలు ఆదివారం నుండి హైదరాబాదులో ప్రారంభమయ్యాయి. మహాసభ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి మహిళలు బస్సులలో తరలి వెళ్లారు. ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, మండల అధ్యక్షురాలు సురబాక ధనమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ఐద్వా చీరలు ధరించి మహాసభకు బస్సు లో వెళ్లారు. ఈ సందర్భంగా ఐద్వానేత కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ మహిళా సమస్యలపై హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలలో చర్చించి పోరాట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు మహిళలను చిన్న చూపు చూస్తూ స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు . మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కేంద్రంలోని పాలకులే కారణమని విమర్శించారు. సంఘటితంగా మహిళలు పోరాటం ద్వారానే హక్కులు సాధించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, వీరమ్మ, వజ్జా లక్ష్మి, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం క్షేత్రంలో రధ సప్తమి వేడుకలు

**టి మీడియా, జనవరి 25,ఎర్రుపాలెం:**



జమలాపురం క్షేత్రం లో మాఘ శుద్ధ సప్తమి. సూర్య జయంతి పర్వదిన శుభ సంద ర్భంగా స్వామి వారి ప్రాతః కాల అర్చనలు అనంతరం ఉదయం 10.00 గంటల నుండి లోకబాంధవుడు, ప్రత్యక్ష నారాయణుడు అయిన సూర్య భగవానుని ప్రీతిగా పంచ సూక్తములు మరియు మహా సౌర పఠన తో భక్తులు అందరి సమక్షంలో పొంగలి తయారు చేసి నివేదించటం జరిగినది. సామూహికముగా భక్తలోక జనక్షేమార్థం సూర్యభాగవానుని మూలమంత్రం హోమంలి నిర్వహించిన్నాము. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్యుడే. ఈ కారణంగానే భానుడిని కనిపించే దేవుడు అని అంటారు. హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యోదయమునకు ఎంతో విశిష్టత ఉంది. అనంతరం సూర్యప్రభ వాహనంపై గిరి ప్రదక్షణలి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీ ఖ. జగన్ మోహన్ రావ్ దంపతులు వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ పర్యవేక్షించగా, అర్చకులు ఉప్పల రాజీవ్ శర్మ దంపతులు పూజలు దేవస్థానం పక్షాన నిర్వహించారు.

## మున్యాతండాలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

**టీ మీడియా,జనవరి25, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లి మండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మూన్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.దీంతో స్పందించిన సర్పంచ్ భూక్య లాలు పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.

## రామయ్య గోటి తలంబ్రాలు

**టీ మీడియా ,జనవరి 25, భూర్గంపాడు :**



తాళ్ళగొమ్మూరు శ్రీ భూ సమేత శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో భద్రాద్రి రాములోరి కళ్యాణం కొరకు గోటి తలంబ్రాలు ఒలిచే మహత్ కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఉదయం 10:30 నుండి 12 గంటల వరకు మహిళా భక్తులచే నిర్వహించ బడింది. మొదటగా ఆలయ పంతులుగారు భక్తుల గోత్ర నామాలతో పూజ నిర్వహించి, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గోటి తలంబ్రాలు అనే కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ను శ్రీ సత్యనారాయణ స్వామి సేవ సమితి, ధర్మ జాగరణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కు సుమారు 18 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఈ కార్యక్రమం అదే సమయంలో జరుగుతుంది అన్నారు. కావున భక్తులు అందరూ పాల్గొని ఆ స్వామి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

- **ఓటరు చేతిలోనేభవిష్యత్తు : తహశీల్దార్**

**టీ మీడియా ,జనవరి 25 , ముదిగొండ :**




ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలోవేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన అంబేద్కర్ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది ఓటు హక్కు ఆవశ్యకతను చాటిచెప్పేలా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ప్రధాన చడక్ వద్ద అందరూ కలిసి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు ఓటరు చేతిలోనే ఉందని, కుల, మత, వర్గ విభేదాలకు తావులేకుండా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలని కోరారు. అనంతరం ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ, మండల రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారేపల్లి వారాంతపు సంత నిలుపుదల

- **అధికారుల నిర్లక్ష్యానికి మేకల,గొర్రెల బేరగాళ్లు బలి**
- **ముందస్తు హెచ్చరిక లేకుండానే .....**
- **నష్టానికి బాధ్యత ఎవరిదో..**

**టీ మీడియా,జనవరి25,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న వారాంతపు సంతను అధికారుల నిర్లక్ష్యం అస్తవ్యస్తం చేసింది. దేవాదాయశాఖ--గ్రామపంచాయతీ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ఏళ్ల తరబడి సాగుతున్న సంతను ఒక్కసారిగా నిలిపివేయడం తీవ్ర దుమారం రేపుతోంది.2014 నుంచి దేవాదాయ శాఖ నుంచి గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన బకాయిలు పెండింగ్?లో ఉన్నప్పటికీ, వాటి వసూళ్లలో పూర్తిస్థాయి అలసత్వం ప్రదర్శించిన అధికారులు... ఆ భారాన్ని మాత్రం నిరుపేద వ్యాపారులపై మోపడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**హెచ్చరికలేమీ లేవు... నిర్ణయం మాత్రం తక్షణం**

సంతకు వచ్చే గొర్రెలు, మేకల అమ్మకదారులకు కనీస సమాచారం లేకుండానే సంతను నిలిపివేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని వ్యాపారులు మండిపడుతున్నారు. నిబంధనల ప్రకారం సంత నిలిపివేతకు ముందుగా కనీసం వారం రోజుల ముందే సమాచారం ఇవ్వాల్సి ఉండగా, కేవలం ఒక రోజు ముందే బహిరంగ ప్రకటన చేసి సంతను నిలిపివేయడం అధికారుల ఇష్టారాజ్యానికి అద్దం పడుతోంది.

**వసూళ్లలో కఠినత్వం... బాధ్యతల్లో నిర్లక్ష్యం**

గ్రామాల్లో ఇంటి పన్నులు, ఇతర రుసుముల వసూళ్లలో కఠినంగా వ్యవహరించే అధికారులు, దేవాదాయ శాఖ నుంచి రావాల్సిన బకాయిల విషయంలో మాత్రం చేతులు దులుపుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సంత నిర్వహణ సమయంలో రహదారి రుసుములు రాయడంలో దూకుడు చూపిన దేవాదాయ శాఖ అధికారులు, తామే చెల్లించాల్సిన గ్రామపంచాయతీ బకాయిలను సంవత్సరాల తరబడి చెల్లించకపోవడం వారి పనితీరును బట్టబయలు చేస్తోంది.

**అధికారుల తప్పిదానికి వ్యాపారులకు శిక్షలా?**

సంత అకస్మాత్తుగా నిలిపివేతతో కోట్ల రూపాయల లావాదేవీలు దెబ్బతిన్నాయని అమ్మకదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చేసిన తప్పిదాలకు శిక్ష అనుభవించాల్సింది పేద వ్యాపారులా? అని వారు ప్రశ్నిస్తున్నారు.

**"సంత లేకపోతే రుసుములే లేవు"**

ఈ రోజు సంత నిర్వహణే లేకపోతే రహదారి రుసుములు చెల్లించే ప్రసక్తే లేదని వ్యాపారులు స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి బలై రైతులు, బీరగాళ్ల జీవనాధారం దెబ్బతింటోందని తీవ్రంగా మండిపడుతున్నారు.

## బిజెపిలో చేరిన నేతలు

**టీ మీడియా జనవరి 25 భద్రాచలంటౌన్ :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది, భద్రాచలం నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కొత్తగూడెంలోని సింగరేణి క్లబ్?లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో భద్రాచలానికి చెందిన ముఖ్య నేతలు పార్టీలో చేరారు. భద్రాచలం నాయకులు కుంజా విజయ్ కుమారి, జి. వెంకటేశ్వర్లు తమ అనుచరులతో కలిసి బిజెపిలో చేరారు, వీరికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పశుపతి సతీష్, భద్రాచలం మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ నాయుడు, సీనియర్ నాయకులు రామ్మోహన్ రావు, అల్లాడి వెంకటేశ్వరరావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, అభినందనలు తెలిపారు.




## జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,జనవరి 25 ,తిరుమలాయపాలెం:**

తిరుమలాయపాలెం, మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ లూథర్ విల్సన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించారు. ఓటర్ల హక్కులు, బాధ్యతలు, ఓటు విలువపై అవగాహన కలిగేలా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పోలీస్ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓడిపోయినా మాట తప్ప లెదు

- **సర్పంచ్ అభ్యర్థి మానవతాధృకృథం**

**టీ మీడియా, జనవరి 25, మంథని:**

మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ,శ్రీను బాబు ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీలో జాలి ఫెన్సింగ్ పనులు. పూర్తి చేయమని. నూనెటి. క్రిష్ణ అధ్యక్షతన ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి గా నూనెటి క్రిష్ణ పోటి చేశారు ప్రచార సమయంలో గ్రామ ముత్తారంలో ఎస్సి కాలనీ. కమ్యూనిటీ హాల్ చుట్టూ జాలి ఫెన్సింగ్ హామీ ఇచ్చారు ముత్తారం మండలం రాజకీయ అతీతంగా మానవతా విలువలు. వెలుగులోకి వచ్చాయి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన ఓ అభ్యర్థి ఓడిపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఆదర్శంగా నిలిచారు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రచార సమయంలో ముత్తారం ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ చుట్టూ జాలి ఫెన్సింగ్ సమస్యను మరియు కుర్చీలు హామీ ఇచ్చారు అయితే స్థానిక ఎన్నికల్లో విజయం మాటకు మర్చిపోకుండా ఈ రోజున వరకు 90% పనులు పూర్తి చేశారు ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా ప్రజల అవసరల పట్ల బాధ్యత వహిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామస్తుల ను ఆకట్టుకుంది పదవి కంటే మాట ముఖ్యమని నిరూపించారు అంటూ స్థానికులు అభ్యర్థిని ప్రశంసిస్తున్నారు రాజకీయంలో అరుదుగా కనిపించే ఈ మానవత ధ్రుకృతం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు ఓటమి ఎదురైనా ప్రజల పట్ల నిబద్ధత ను చూపించి ఉత్తరంగా గ్రామంలో మంచి మార్పు నిదర్శనంగా నిలిచింది.

